# మంత్రికొడుకు

## —సదానంద్ శారద

ఆ వస్తున్న పెద్దమనిషిపేరు శ్యామసుందరం అతడు, నేను కొంతకాలం క్రితంయూని వర్శిటీ కాంపస్‌లో స్క్వాడ్ డ్యూటీ చేశాం. అప్పుడు ఓ మంత్రికొడుకు మహాజోరుగా యూనివర్శిటీ కాంపస్ కళాశాలలను ఏలుతున్న రోజులు రాక్షసులు మునులను గడగడలాడించి నట్లు వాడు ప్రిన్సిపాల్‌ను, లెక్చరర్లనుహడల గొట్టేవాడు.

సీసాలు, సిగరెట్లు మాముందే తాగేవాడు తాగితే తాగాడు మా సొమ్మేం పోయింది అని ఊరుకునేవాళ్ళం లెక్చరర్లమంతా కాని నిజా నికి ఆ సొమ్మెవరిది? మంత్రిగారయిన వాడి అబ్బ ఇచ్చింది. మంత్రిగారికి ఆ సొమ్ము ఎక్కడ్నుంచి వచ్చింది? అది ప్రజల సొమ్మే కదా? అంటే మన సొమ్మే! అయినా ఊరుకు నేవాళ్ళం. చెప్పానుగా మునులకంటే బల హీనులమై పోయాం. మునులను దేవుడు ఏదో అవతారంలో వచ్చి కాపాడుతాడనే నమ్మకం ఉండేది. కాని మాకు ఆ నమ్మకం ఎక్కడిది మంత్రికొడుకు కాలేజీలో అడుగుపెట్టాడంటే గజగజ వణికిపోయేవాళ్ళం. వాడు కాలేజీకి వచ్చేది చదువుకోసమూ, అబ్బేకాదు. మమ్మ ల్ని కాల్చుకుతినడానికి అమ్మాయిలనుబలాత్క రించడానికి అడ్డుకునే యువకిశోరం ఏదయినా తగిలితే మంత్రికొడుకు తనగూండాబలగంతో ఆ విద్యార్థిని చంపించేవాడు అవును ఏకంగా చంపించడమే! గడ్డిపరకల్ని తెంపేసినట్లు చంపేసేవాళ్ళు!


అలాంటి మంత్రికొడుకు పరీక్ష రాస్తున్న హాలులోకి నేను, శ్యామసుందరం సిట్టింగ్ స్క్వాడ్‌గా వెళ్ళాం. పులుల్లా వెళ్ళాల్సినవాళ్ళం పిల్లుల్లా ఆ హాలులో అడుగుపెట్టామని వేరే చెప్పనక్కరలేదు.

ఆహాలులో మంత్రిగారి కొడుకు పరీక్ష రాస్తున్న విషయం మాకు ముందే తెలిపింది.

అందుకే మా మిత్రులు జాలిగా మావంక చూశారు. పరీక్షహాల్లో చూసి చూడనట్లు ఊరుకోండి మనకేం అని సలహా ఇచ్చారు.

మాకు లోపల భయంగానే ఉంది. కాని పైకి మేకపోతు గాంభీర్యం వహించాం.

ఆహాలులో మాకు అర్థమైన విషయం మంత్రిగారి కొడుకు పరీక్ష రాయడంలేదు.



రాయిస్తున్నాడు. అందరూ దర్జాగా కాపీలు చేసుకోడానికి కావలాదారుగా కూర్చున్నాడు. తాపీగా సిగరెట్టు కాలుస్తూ అప్పుడప్పుడు ముందున్న అమ్మాయి వీపును తాకుతున్నాడు.

ఆఅమ్మాయి నిస్సహాయంగా చూసింది. మయసభలోని ద్రౌపది అలాగే చూసిందేమో కానీ కృష్ణుడులాంటి మహాత్ముడెక్కడ!

దుర్యోధనుల, దుశ్శాసనులకార్యకలాపాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి.

మా శ్యామసుందరం కొంచెం లౌక్యం తెలిసినవాడు మంత్రికొడుకు ఆ అమ్మాయిని హింసిస్తుంటే చూస్తూ ఊరుకోవడం పాపం కనుక అటు చూడటం మానేసి ఆ హాలులో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారిలో ఎంత మందికి పొడుగుచేతుల చొక్కాలున్నాయి. ఎంత మందికి పొట్టిచేతుల చొక్కాలున్నాయి లాంటి స్టాటిస్టికల్ సర్వేలో నిమగ్నమయ్యాడు

నేను అటు చూడకుండా ఉండలేకపోతు న్నాను ఆ అమ్మాయి నా చెల్లెలో, కూతురో అయితే పరీక్షహాల్లోనేం ఖర్మ! రాష్ట్రానికి ఆ మాటకొస్తే దేశానికే నువ్వు హీరోవి పాపం ఆ అమ్మాయి జోలికి పోకు బాబూ అని గడ్డం పుచ్చుకొని ఆమంత్రి కొడుకును బతిమిలాడు దాం అనుకున్నాను.

ఇంతకు ఆ మంత్రి కొడుకు సిగరెట్లు కాలుస్తూ పరీక్షహాల్లో కాపీ చేయిస్తున్నాడుఅని చెప్పానా మరి అతగాడి పరీక్ష ఎవరు రాస్తు న్నారు అనుకున్నారు? మీరు నమ్ముతారో లేదో కాని ఆ కాలేజీలో ఒక సీనియర్ లెక్చరర్ మంత్రి కొడుకు ఆన్సర్‌బుక్ నింపుతున్నాడు.

ఇవన్నీ మేం చూస్తూ చూడనట్లు ఊరుకు న్నాం గాంధీ అంతటి మహాత్ముడే "చెడు చూడకు" అన్నాడుకదా అది మాకు అనుకూ లంగా ఉంది కనుక ఆ గాంధీ సూత్రాన్ని పాటించాం.

ముందున్న అమ్మాయి వీపు తాకడంతో తృప్తి పడలేదు మంత్రి కొడుకు. సిగరెట్‌తో ఆ అమ్మాయి వీపుమీద చురక అంటిస్తుంటే చూస్తూ ఊరుకోలేకపోయాను.

కృష్ణుడు, రాముడు మొదలయిన దేవత లందరినీ తలచుకొని గుబగుబ కొట్టుకుంటు న్న గుండెను అదుపులో పెట్టుకుంటూఆమంత్రి కొడుకు దగ్గరికి వెళ్ళి

"ఆ అమ్మాయిని డిస్టర్బ్ చేయకు బాబూ" అని ఎంత దీనంగా వేడుకోవాలో అంత దీనం గా వేడుకున్నాను నాపై అధికారినిగాని, మా అల్లుడినికాని ఏ విషయంలోనూ అంతదీనంగా వేడుకోలేదు. నేను సరిగ్గా ఆ వాక్యమే అన్నాను ఎంతో దీనంగా ఆ అమ్మాయిని డిస్టర్బ్ చేయకు బాబూ" అని

దానికే మండిపడ్డాడు ఆ మంత్రి కొడుకు

"మైండ్ యువర్ బిజినెస్" అంటూ నా కాలర్ పట్టుకున్నంత పని చేశాడు.

నా బిజినెస్సే కనుక నేను మైండ్ చేస్తే వాడి చెవి మెలేసి పరీక్షహాలు బయటికి పంపించవచ్చు. కాని వంతుల్లు. అమాయకులు. అమ్మాయిలు నోరు మెదిపే కాలమా అది!! నేను నీళ్ళు దిగమించి బేలగా ఎవరన్నా సహాయానికొస్తారేమోనని అటు ఇటు చూశాను.

ఆ హాలులో ఉన్న నలుగురు లెక్చరర్లు నాలుగు దిక్కులుచూస్తూ నిలుచున్నారు. మా శ్యామసుందరం చూడటానికి మరో దిక్కులేదు కనుక నాదగ్గరికొచ్చి అక్కణ్ణుంచిబయటకి తీసుకపోయే ప్రయత్నం చేశాడు.

కనీసం ఆ అమ్మాయి సీటైనా మార్చుద్దామని ఆమెను లెమ్మన్నాను.

ఆ మంత్రికొడుకు అమ్మాయి భుజంమీద చేయివేసి "కూర్చో సిట్ డౌన్" అని గద్దించాడు.

గుడ్లనిండా నీళ్ళు కక్కుకుని కూర్చుంది ఆ అమ్మాయి.

వంచిన తల ఎత్తకుండా పరీక్ష రాయసాగింది.

"చూడవోయ్! ఈ హాలులో ఎంతమంది విద్యార్థులున్నారో తెలుసా? నా రెక్కపట్టి పక్కకు ఈడ్చుకుపోతూ అన్నాడు శ్యామసుందరం.

నేను మాట్లాడలేదు.

తిరిగి తానే అన్నాడు.

"నూట రెండు మంది ఉన్నారు"

నేను వింటూ తల వంచుకున్నాను" గాలికి ఊగే గడ్డిపూలను చూస్తున్నాను.

"గమ్మత్తు ఏమిటో తెలుసా అందులో అరవయి ఎనిమిది మంది విద్యార్థులకు పొడుగు చేతుల చొక్కాలయితే అందులో నగం ముప్పయినాలుగు మందికి పొట్టిచేతుల చొక్కాలున్నాయి. నలుగురు లెక్చరర్లు మనం ఇద్దరం మొత్తం ఆరుగురం లెక్చరర్లమూ: ఇందులో నలుగురికి పొడుగు చేతులయితే అందులో నగం ఇద్దరికి పొట్టిచేతుల చొక్కాలున్నాయి. అన్నాడు.

శ్యామసుందరం మొహంలోకి ఒకసారి చూసి

"ఆ మంత్రి కొడుకు కుడిచేతికి ఆరువేళ్ళున్నాయి. వాడి నోట్లో ఇరవయి ఎనిమిది పళ్ళున్నాయి" అన్నాను.

బిత్తరపోయి నావంక చూశాడు శ్యామసుందరం.

"అల్లా చూస్తావేం?" అని అడిగాను.

"నీగల్లా పట్టుకున్నప్పుడు వాడి చేతికి ఆరు వేళ్ళు ఉన్న విషయం పసిగట్టావు అనుకుంటాను కాని వాడి నోట్లో ఇరవయి ఎనిమిది పళ్ళున్న విషయం ఎట్లా తెలిసింది?

"ఆ అమ్మాయి బెదురుచూపులు చూసినపుడల్లా వాడు వికటాట్టహాసం చేస్తున్నాడు కదా అలా నోరు తెరిచినపుడు వాడికింది దవడను పై దవడను గమనించాను. దగ్గరే నించున్నాను కదా ఆ దవడల చివరనున్న గ్యాప్‌నుబట్టి వాడికి ఇరవయి ఎనిమిది పళ్లున్నట్టు ఊహించాను.

అసలు విషయాన్ని వొదిలేసి అలా అనవసరపు స్టాటిస్టికల్ విషయాలు చర్చించుకున్నాం క్లాసుల్లోకూడా అలాంటి పనులే చేయడానికి అలవాటుపడ్డాం గనుక మా ప్రవర్తన మాకు వింతగా అనిపించదు.

* * *

ఆరోజు పరీక్ష అయింది. అది మాకు పరీక్ష దెబ్బలేవీ తగలకుండా ఉన్న అవయవాలు ఉన్నట్లుగా పరీక్షహాలు నుంచి బయటపడటం ఆరోజుల్లో పరీక్షే.

శ్యామసుందరం, నేను బస్ స్టాప్ కేసినడుస్తున్నాం. మాకిద్దరికీ సొంత వాహనాల్లేవు.

రోడ్డంతా వొదిలి రయ్‌న మావక్కనుంచే ఒక కారు దూసుకుపోయింది.

శ్యామసుందరం ఒడుపుగా నన్ను చేయిపట్టి పక్కకులాగకపోతే వికలాంగుల లిస్ట్‌లో చేరి ఉండేవాణ్ణి లేదా మా కాలేజీకి ఒకరోజు హాలిడే ఇచ్చేవారు.

"ఆకారులో పోతున్నవాడు మంత్రికొడుకే" అన్నాడు శ్యామసుందరం.

"వాడు గంటకు ఎనభై మైళ్ళ గంతో కారు తోలుతున్నాడు. వాడు మన దుస్తులమీద చల్లించిన మరకల సంఖ్య ముప్పై ఆరు" అన్నాను.

"ముప్పై ఆరు. ముప్పై ఆరు" అని కాసేపు గొణిగి.

"మనకు స్వాతంత్ర్యం వచ్చి ముప్పై ఆరు సంవత్సరాలయింది స్వాతంత్ర్యం వచ్చాక మనం దేశాన్ని పట్టించుకోవడం మానేశామోయ్" అన్నాడు శ్యామసుందరం.

మంత్రికొడుకు మా దుస్తులమీద చల్లించిన బురద మరకల్ని చూస్తున్నాను.

నిస్సహాయంగా అలా చూడటం తప్ప చేసేదేముంది?

"నువ్వు చెప్పింది నిజమేనోయ్! వాడికి ఇరవయి ఎనిమిది పళ్ళే ఉన్నాయి" అన్నాడు శ్యామసుందరం నాకు దగ్గరగా వచ్చి

నేను ఆలోచనలనుండి తేరుకొని అతని వంక చూశాను.

"వాడేనోయ్ ఫలానా మాజీ మంత్రి కొడుకు ఆరోజు మన దుస్తులమీద బురద మరకలు చిందించేవాడు అప్పుడు వాళ్ళతండ్రి మంత్రి గారు మరి"

ఇప్పుడు ఆ అట్టహాసం లేదు. వాడితండ్రికి మంత్రిపదవి లేదు. కనీసం మామూలు ఎం. ఎల్.ఏ. కూడా కాదు.

"వాడికి నువ్వు ఊహించినట్లుగా ఇరవయి పళ్లే ఉన్నాయి" అన్నాడు శ్యామసుందరం మళ్ళీ

"ఆ విషయం ఇంతకాలం తర్వాత నిజ


### పోలీస్‌స్టేషన్‌లో పోతే!

"యుద్ధంలో చచ్చిపోయినవారంతా స్వర్గానికి వెళతారు" —చరిత్రపాఠం చెబుతూ అన్నారు మాష్టారు.

"మరి పోలీస్‌స్టేషన్‌లో చచ్చిపోతే సార్?" అనుమానం వ్యక్తం చేశాడు రాము.

—పి. పద్మ (మచిలీపట్నం)

కంప్యూటర్ యుగం



# రాజుల తలలు అమ్మబడును



రెగ్ వెస్ట్‌కాట్ 70 సం॥ల వృద్ధుడు ఈయనకు వివిధ దేశాల్ని ఏలిన రాజుల తలల్ని తయారుచేసి అమ్మడం హాబీ. ఒక్కొక్క రాజుగారి తలకు వెయ్యి పౌండ్లు వసూలుచేస్తాడు. ఈ తలల్ని 'రెగ్ వెస్ట్‌కాట్' కాగితం గుజ్జుతో తయారుచేస్తాడు. ఇటీవల ఆయన తయారుచేసిన 'కింగ్ జార్జి' తల 67 వేల రూపాయలకు అమ్ముడుపోయి కాగితపుగుజ్జు బొమ్మల వ్యాపారంలో సంచలనం సృష్టించింది.

మని తెలిసిందా నీకు? వాడికి ఎన్ని పళ్ళు ఉంటే మనకేం. ఊడితే మనకేం" అన్నాను.

"మా బావమరిది డెంటల్ డాక్టరు కదా? అతడు చెప్పాడు ఫలానా మాజీమంత్రికొడుకు మా హాస్పిటల్‌లో అడ్మిటయ్యాడు. అతనికున్న ఇరవయి ఎనిమిది పళ్ళలో ముందుపళ్లు నాలుగు విరిగిపోయాయి అవి"

"అలాగా! ఎలా విరిగాయట?"

"ఎవరో అమ్మాయిని అల్లరి పెట్టబోయాడట. సిసింద్రీలా లేచి కరాటేఫైట్ చేసి ఆ అమ్మాయి వాడిపళ్ళు విరగ్గొట్టిందట"

"అదీ ఎవ్రీ డాగ్ హేజ్ ఇట్స్ ఓన్ టైం అని ఊరకే అన్నారా? ధనం, అధికార గర్వంతో విర్రవీగే వాళ్ళను, తమ పశుబలంతో ప్రజల్ని పీడించేవాళ్ళను, ఆ ప్రజలే ఒక రోజు శిక్షిస్తారు. వారికి తగిన గుణపాఠం నేర్పుతారు" అన్నాను ఉద్వేగంతో.

"ఆపు....ఆపు....మనం జ్యోతిష్యం చెప్పడం కాదు" ప్రజల్ని ఇంకా చైతన్యవంతుల్ని చేయడానికి మనవంతు పాత్ర ఏమిటో ఆలోచించి ధైర్యంగా నిర్వహించాలి" అన్నాడు శ్యామసుందరం

అతనిలోని కొత్త రూపానికి నేను ఉత్తేజితుడ్ని అయ్యాను. మా సామాజిక బాధ్యత గురించి ఆలోచించసాగాను.

# ఉత్తరాల హాస్యం

విడాకులు. కోర్టుకెళ్దాం ఆపకుండా కంటిన్యూచేస్తారని ఆశిస్తున్నాను. శ్రీ అష్టావంకర్ల ముష్టి సునకశాస్త్రిగారితో ఇంటర్వ్యూ వెగటుగా ఉంది. మేమడిగే పిచ్చిప్రశ్నలకు మీరిచ్చే వెర్రి జవాబులు బాపున్నాయి.

పి. కవి (కడప)

పోయినవారం మయూరిలో కార్టూను తెగ ఏడ్పించాయి చాలాథాంక్స్ కార్టూను చదివి ఏడుపు ఆపుకోలేక కడుపుపట్టుకుంటున్నాము. అలాంటి చెత్త కార్టున్లు, కుళ్ళుజోకులూ పత్రికలో ఇంకా విపరీతంగా వేయాలని మనసారా కోరుకుంటున్నాం

సుబ్బరామయ్య, బెండుఅప్పారావు
(కంకిపాడు)

(ఇది కేవలం హాస్యంకోసం రాసింది)


*రూ. 1,25,000/- విలువగల బహుమతులు గెలుచుకోండి - ప్రవేశ రుసుము లేదు*

మొదటి బహుమతి: రాజ్‌దూత్ మోటర్ సైకిల్ లేదా రూ. 10,000/- రొక్కము.

న్వోలేషన్ బహుమతులు: సరికొత్త జపాన్ మోడల్ టూ-ఇన్-వన్ రూ. 250లకే. చైన్‌లింక్ స్కీమ్ కింద

| | | |
|---|---|---|
| 18 | | |
| | 19 | |
| | | 20 |

ఈ ప్రక్క గళ్ళలో అంకెలను 15 నుండి 23 వరకు వాడి, నిలువుగాను, అడ్డంగాను, ఏ విధంగా కూడినా మొత్తం 57 వచ్చే విధంగా ఉండాలి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 15 రోజులలోగా పంపండి.

| | | |
|---|---|---|
| 19 | 24 | 17 |
| 18 | 20 | 22 |
| 23 | 16 | 21 |

**DEEPAK ENTERPRISES (MH)**

86, GOVIND NAGAR, AMBALA CANTT.